ఈ చిత్రము

1952 లో మీ జాతకఫలము

ఏ ఖర్చూ లేకుండా, మీ అదృష్టము రాశి మైనా తెలుసుకోండి, మీ 12 నెలల జీవితం ఎలా గడుస్తుందో ఎప్పటికీ జాతకంలో మార్పు చూపించబడుతుంది. ఈ పేర్కొన్న 2 నెలలకు మాత్రమే ఫలితములు

Shri Kali Ashram, No 1199, Delhi 1

ఏమండోయ్! చూచారా ఈ నవరత్నాలు?

THE NATIONS CHOICE

సావరిన్ స్వీట్స్

చంద్రిక

ఔషధయుక్తమైన సబ్బు

కుమార్చు చర్మవ్యాధులు

తామర

కురుపులు

చుండు

ఎగ్జిమా

మొటిమలు

మొదలగునవి.



తిరిగి సగంకంటె తక్కువ ధరకు

15 రోజుల వరకు మాత్రమే

పరిశుద్ధమైన స్విట్జర్లాండ్‌లో తయారైన రిస్టువాచీలు

తిరిగి 5 సం॥ లు గ్యారంటీ







PIONEER WATCH CO

1 వ అనుసూచి.

[2 వ విధి (1) (a).]

1 వ నమూనా.

నోటీసు నమూనా.

(8 వ విధి.)

మద్రాసు విధాన సభ యొక్క చాకలపేట నియోజక క్షేత్రము 11-2-1952 తేదీన లేక తేదీముందు ఒక సభ్యుని ఎన్నుకొనవలసినదిగా కోరబడి యుండుటవలనను పదవి నిర్వాచన క్షేత్రమునకు రిటర్నింగు ఆఫీసరుగాను శ్రీ హెచ్ ఎస్ పీటర్ గారు ఈక్రింది పబ్లిక్ నోటీసును ఇందు మూలముగా ఈయడమైనది:

పబ్లిక్ నోటీసు

(1) ఎన్నుకొనవలసిన వ్యక్తి సంఖ్య * ఒకటి.

[విరు అనుసూచిత జాతులకు/అనుసూచిత జన జాతులకు చెందినవారైన ఒకరు అనుసూచిత జాతులకు చెందిన వారుగను (మరియు) ఒకరు అనుసూచిత జన జాతులకు చెందినవారుగను ఉండవలెను.]

(II) నామనిర్దేశ పత్రములను ఈ క్రింద సంతకము చేసి యుండువారికి కలెక్టరు ఆఫీసు వద్దనుండు వారి ఆఫీసులో లేక వాటిని అందుకొనుటకు వారికి అనివార్యముగా వీలు లేని యెడల తహశీల్దారుకు మదరాసు (ఉత్తరం) అందజేయవచ్చును. నాటిని 21-11-1951 (తేదీన) లేక తేదికి ముందు ఉదయము 11 గంటలు మొదలు సాయంత్రము 3 గంటలలోపల సమర్పించవలెను.

(III) నామనిర్దేశ పత్ర నమూనాలు పైన చెప్పబడిన వ్యక్తుల ఆఫీసులలో 9-11-51 (తేది) నుండి 21-11-51 (తేది) వరకు ఉదయం 11 (గంటలు) మొదలు సాయంత్రం 3 (గంటల)వరకు పుచ్చుకొనవచ్చును

(IV) నామనిర్దేశ పత్రములు రిటర్నింగు ఆఫీసరు వారి ఆఫీసు మదరాసు కలెక్టరు ఆఫీసులో 28-11-1951 (తేదీ) న ఉదయము 11 (గంటలకు) పరిశీలింపబడును.

†(v) ఎన్నికలు పోటీజరిగేయెడల పోలు 11-1-1952 తేదిన ఉదయం 7 గంటలు మొదలు 12 గంటలవరకును మధ్యాహ్నం 1 గంట నుండి 5 గంటల వరకు జరుగును.

హెచ్. పీటర్,

తేది 9-11-51 రిటర్నింగు ఆఫీసరు.

మదరాసు కలెక్టరు ఆఫీసు, మదరాసు.

* అనుసూచిత జాతులకు గాని అనుసూచిత జనజాతులకుగాని, ఆసాంలో ని స్వాయత్తి జిల్లాకు గాని ప్రత్యేకించి యుండని స్థానమును లేక స్థానములలో దేనినైనను భర్తీచేయుటకు చెందిన ఎన్నిక విషయములో దీనిని వదలివేయవలెను. షిలాంగు కన్జోను మెంటు మరియు మునిసిపాల్టీలిటి చేరియుండు నిర్వాచన క్షేత్రములోని ఎన్నిక ఇందు చేరియుండును.

† పోస్టల్ బ్యాలటు ద్వారా మాత్రము ఓట్లు రికార్డుచేయు ఎన్నిక సందర్భములో దీనినివదలివేయవలెను.

ఉచితము

మా స్టోరును వ్యాప్తిపరచు

టకు 15 జూలయిల్సు రిస్టువాచీలు, ఉపయోగకరమైన ఇంక అనేక సామానులు రు 2/8/- లకే యిస్తున్నాము పూర్తి వివరములకు వ్రాయండి.

VISHNU CO-OP. STORE.
Ltd 610, Lajpat Market, Delhi

అమ్మకము

ఎలెక్ట్రిక్ మోటార్లు, పంపు సెట్లు ఎం. ఇ. ఎం. స్విచ్‌గేర్లు, పంకాలు, ఎలెక్ట్రికల్ సామానులు మీద దొరకును. మణిరాం ఎలెక్ట్రికల్సు, 260 బి, చైనాబజార్ రోడ్డు, జి టి మదరాసు 1 ఫ్లవర్ బజార్ పోస్టాఫీసు ఎగుట, ఫోన్ 4828

పుస్తకములు

ఇంజక్షను చికిత్స 3 రు

ప్రాస్టేటిలు అనువత్రి 3 రు

డా యం. ఉమ్మీదేవి. P. O రేణిగుంట

చిత్తూరు జిల్లా.

నోటీసు

గుంటూరు జిల్లాకోర్టులో

O P. నం. 195/1951.

పిటిషనరు: మల్లెల రత్నమ్మ.

ఈ నెంబరులో తాడికొండ గ్రామం హైస్కూలుతో లూకు ట్రస్టుప్రాపర్టి అనగా A షెడ్యూలు దాఖలా ప్రాపర్టినిఅమ్మి B షెడ్యూలు దాఖలా ప్రాపర్టినికొనుటకు పర్మిషన్ యిప్పించునని దాఖలు చేసిన పిటిషన్ మీద పబ్లికేషన్ నిమిత్తం 23-11-1951 తేది వాయిదా వేసినాము. గనక ఆక్షేపణలు గలవారు వాయిదారోజు పగలు 10 గంటలకు హైకోర్టువారి రెకార్డుల పోర్టరియి కెప్పవలెను.

A షెడ్యూలు. గుంటూరు తాలూకాలో తాడికొండ గ్రామములోని సె 102 గు పట్టాలో డి నెం 209 గు గు 3-40 బు శిస్తుగల యి 1-89 సెంట్లు రేగడి పెరకు భూమి

B షెడ్యూలు: పిటిషనరు గ్రామములోని డి సె 643 గు యి 0-31 సెంట్లు భూమి

ముప్పా చంద్రశేఖర రావు,

పిటిషనరు తరఫున

B A B L., అడ్వకేటు, గుంటూరు.

హృదయవిదారకం

శ్రీ మానూరు రామకృష్ణారావు

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేసి పేరు సంపాదించుకొన్న జనార్దనరావు గారు మొన్నటివరకు చంచల్‌గూడ జైలే పేరు సంపాదించారు. ప్రతిరోజూ లేచింగ్ ముందలు తినవద్దనువన్నీ ముద్దాయిలను—వాళ్ళు దోషులైనా నిర్దోషులైనా— నేరస్తులేనని ఋజువు చేసి శిక్షింపచేయుటయే ఆయనవిధ్యుక్త ధర్మంగా భావించేవారు. అందుచేత ఆయనదృష్టిలో పాపాత్రుడంగా సమాజం లోని ప్రతివ్యక్తి ఏదోఒకవిధమైన నేరస్తుడేమోనని అనుమానముగూడ ప్రాయంగా వాటుకొని పోయింది. ఆయా నేరస్తులు తమ పేరాలను మాపు నేసుకొ నేంగుకు చేస్తూండే ప్రయత్నాలు స్వయంకొ పరిశీలించి వుండటం చేతి ఆయనకు అసలు మానవసమాజము మీద సానుభూతి లేకుండా పోయింది. ముఖ్యముగా సోమరులుగా తిరిగేవారు, యాచకులు మొదలైన వారు సంఘానికి పేరుపురుగులల్లాంటి వారని— అలాంటివారిని ఆదరించి ప్రజలు సంఘానికి తీరనిఅపచారము చేస్తున్నారనీ, సోమరితనమే దుష్ట భావాలకు పుట్టనిచేసి మానవుల్ని నేరస్తుల్నిగా మార్చేస్తుందని ఆయన వాదము. ఇలాంటివారిని ఆయన ఎప్పుడూ తిన యింటిచాయలకు కూడా రానిచ్చేవాడు కాదు.

జనార్దనరావుగారికి భార్యావియోగమై చాలాకాలమైంది. ఒక్క కుమార్తెప్ప సంతానమే లేదు. భార్య వున్నంతకాలము ఆయన ఆమెనుప్రాసిక్యూటర్ దృష్టితోనే చూసారు. ఆ పదవిలో సమాజంగావుండే కర్కశత్వం ఆయనస్వభావంలో బాగా జీర్ణించిపోవటము చేతి ఆయనకు ఆదరించటము గాని ఆదరించబడటము గాని, యేమిటో అసలు తెలియనే తెలియదని చెప్పవచ్చు. చూసేవారికి ఆయన హృదయములో ప్రేమస్రవంతి పూర్తిగా ఎండిపోయిందనే అనుమానముకలుగకపోదు. కాని ఆయనప్రేమ అంతా తనకుమార్తె మీద నే కేంద్రీకరింపజేసి సమాజము మీద ఆయనకుండే ద్వేషాన్నంతా ఆమెయందు అనురాగంగా ప్రవహింపచేసారు.

శారద విద్యావతి పరశేహృదయ. ఆమె ఆధునిక ప్రపంచపరిస్థితి ననుసరించి దేశదారిద్ర్యానికి సమాజ అవనతికి ముఖ్యకారణము సంఘవ్యవస్థయేనని, మానవులు సమాజంగా ఎన్నటికి నేరస్తులు కారనీ, కేవలము పరిస్థితులే ఎటువంటివారికికూడా ఎటువంటిమార్పునైనా తేగలదని వాదించెది. ఎలాంటి దుర్మార్గుణ్యుని నైనా ఆదరము, సానుభూతితో మాచేయెడల అతనిలో తిప్పక మార్పు కలుగుతుందనీ, వ్యక్తిని సన్మార్గుడుగానో దుర్మార్గుడుగానో చేసేందుకు సంఘములోని యితర వ్యక్తులే కారకులని ఆమె అభిప్రాయము. కాని యీ విషయములో మాత్రం ఆమెవాదన తండ్రిదిక్కత్వము మీద ఏమీ పనిచేసేదికాదు.

ఆ రోజు శారద పుట్టినరోజు. ఆమె కాలేజికి వెళ్ళక యింట్లోనే నిరాడంబరంగా తన జన్మదినోత్సవము చేసుకుంటోంది. ఇద్దరు ముగ్గురు ముఖ్య మిత్రులను మాత్రమే ఆహ్వానించింది. శారద స్నేహితురాలు రాజ్యం ఏదో మాటలసందర్భంలో అన్నది...“మీ బోటి శ్రీమంతులే ఏమీలేని వాళ్ళలాగా యింతిరొట్టెలో చెప్తున్నారే... పదినుండని సరదాగాపిలిచి పేడుకలు చేయటం మా నేస్తుండటమువలన మీకు జీవితములోని ఆనందాన్ని అనుభవించటము తెలియదనే భావించాలే వాకు తెలిసినవాళ్ళలో చాలామందికి నిజానికి ఏమీలేకపోయినా ఎలాగో ఒక విధంగానో, లేకపోతే ఎవ్వరినైనా ఆశ్రయించో దర్జాగా పేడుకలు విందాలు చేసుకొని తిమసరదాను తీర్చుకుంటున్నారు.”

శారద వెంటనే అన్నది “నాకు యిలాంటి సందర్భాలలో అనవసరంగా దుర్వ్యయము చేయుట యిష్టములేదు డాంబికంగా తమవిశ్వర్యాన్ని ప్రకటించే పుర్దేశం ఫంక్షన్ హాసియింట్ విధంగా ఖర్చు చెయ్యిరాదా? ప్రజలందరికి పుపకరించే ఏదైనా ఒక సత్కార్యము చేసేటయితే నిజంగా ఆనందర్భము చిరస్మరణీయంగా వుంటుంది”

ఇంతలో వాకిట్లో ఏదో గందరగోళంగా కేకలు వినపడ్డాయి. తమ నౌకరు రాముడు బిగ్గరగా అరుస్తున్నాడు. ఇదేమిటో చూద్దామని శారద రాజ్యం బయటకు వచ్చారు. మామూలు లాగా రాముడు ఒకయాచకుణ్ణి లోపలికి రానివ్వక అటకాయిస్తూ అరుస్తున్నాడు. కాని అతనుమాత్రం ఏమీ లాంగక పట్టుదలగా ప్రవేశించాలని ప్రయత్నించేస్తున్నాడు. అది చూసి శారద అతనిలోపలకు రానివ్వమని రాముడితో చెప్పింది.

అతను లోనికివచ్చి శారదకు నమస్కారముచేసి దీనంగా నిల్చున్నాడు “ఏమనువ్వు - నీకేంకావాలని” ఆమె అడిగింది.

“అమ్మా-నాపిచ్చుకు పావుకాశేగా చెప్తాను. ముందర నాకు కొంచెయ అన్నం పెట్టించండి నేను భోజనము చేసి పేటికి మూడురోజులైంది. నేను మామూలు యాచకుణ్ణిమాత్రం కాను. ఒక అభాగ్యగౌరవ కుటుంబీకుడనని నెప్పితే మీరు నమ్ముతారనే ఆశిస్తున్నాను.” అన్నారా యువకుడు.

శారద అతని స్థితికి చాలా విచారించింది. ఎంతో జాగ్రుతితో అతనిని ఆదరించి సంతృప్తిగా భోజనముపెట్టిన తర్వాత కొంతసేపు తీర్చుకొనవలసినదిగా పిల్చింది. అందరి భోజనాలైన తర్వాత అతను అసలు విషయము చెప్పేటట్లుగా చెప్పుమని వారంభించారు.

“అవ్వ గారు పురుకొరాము నేనెప్పటికి మరువను, హరోజున మీరు నా జీవితపర్యంతము నా తీవిత ప్రాణాల్ని నిలుపబెట్టారు నా నిరాశాంధకారములో మీ ఆదరణ అభిమానము నాకు ఒక ఆశాజ్యోతులాగా కనపడుతున్నది. ఇంతకొలానికి వాయంగు సానుభూతి చూపి ఆదరించినవారు మీరొక్కరే నాకు కనబడుతున్నారు.

మాది సైజాంలో ఒక మధ్యమ తరగతికి చెందినకుటుంబము. నేను ఒక కొడ్డిపాటి పుద్యోగములో వుంటూ నా తుసలితల్లి, భార్య యిద్దరు చిన్నకూతుర్లతో ఎలాగో జీవయాత్ర చేస్తుండేవాడను. ప్రశాంతంగా సాగిపోతున్న మా జీవితానికి రజాకార్ పుద్యమం ఒక పెద్ద ప్రళయాగ్ని లాగ దాపరించింది. ఎన్నో సుఖ సంసారాలు దానికి ఆహుతియయినవి. ఒక రోజున నేను ఆఫీసులో వుండగా రజాకార్ రాక్షసులు మేము కొపురమున్న ప్రాంతము మీద దాడి చేశారు. ఇద్దు తిగల బెట్టారు ఎంతో మందిని దుర్మరణముపొన్జేశారు. నా తుసలితల్లిని కొళ్లు చేతులు కట్టేసి ఆమె యెదుటే నాభార్య, బిడ్డలను కత్తికి బలి చేశారు. ఆరోజున ఆప్రాంతమంతా ప్రత్యక్ష నరకంగా మారిపోయింది. ఆఖరుకు చనిపోయిన నా భార్య బిడ్డలను కూడ నేను చూసానోచుకొనలేదు. ఈ ఘోర దురంతాన్ని చూసి భరించలేక నా తలిలకూడ గుండె పగిలి చనిపోయింది. ఎంతో కష్టంమీద నేను మాత్రం బతికి బయటపడ కలిగాను. కాని ప్రపంచములో నాకింతే కంటె ఎక్కువ కష్టాలు ఏమి వస్తాయి? నా తలి చనిపోయింది. సంసారం కూలిపోయింది. ఇల్లు అగ్నిపాలైంది. ఎటువంటి ఆశా, ఆవలంబ లేక నిరాధారంగా చావలేక బ్రతికేందుకు ఎన్నో పట్నాలకు వెళ్ళాను.” దుఃఖంతో అతని కంఠంనుండి మాట రావటమే కష్టమైంది. చెమ్మగిల్లిన కళ్ళను తుడుచుకుంటూ అన్నాడు.

“నాదీన గాథ వాలకించి నన్నాదరించిన వారొక్కరు కూడ కావరా లేదు. నేను నిరాశ్రితుడను కరణార్థిని తెలియగనే అందరికి బాయంగు నిరాదరణ ఎక్కువ అయింది. చాలమంది కరణార్థులను నే పేరుతో ప్రజలను మోసగించి జీవనము సాగిస్తున్నారని కొందరు నిందించారు. కష్టపడి పని చేసి సంపాదించుదామని ప్రయత్నము చేసి నా ఎక్కడా పుద్యోగము దొరకలేదు. చివరకు కొంతికొలను కూలి నాలిచేసి సంపాదించదలచాను. కాని అలవాటు లేక పొలటను వలన ఆరోగ్యము చెడి పోయింది ఎక్కడా చిన్న కోమటినుమాస్తా పని కూడ సంపాదించలేకపోయాను. దీనికి కారణము నేను నిరాశ్రితుడను కావటమే. నా గతి అధోగతి అయిపోయింది. చిట్టచివరకు యీ నగరములో నైనా అదృష్టరేఖ బయటపడుతుందేమోనని వచ్చి యిన్నాళ్లబట్టి ప్రయత్నము చేస్తున్నాను. కాని అనాథుడనైన నా తిస్కు ఎవరు చూస్తారు? “నా ఆశలు నిరాశలు అయినవి. చేతిలోని పైకమంతా ఖర్చయిపోయింది. అంతా అంధకారము...మార్గము అగమ్యగోచరమైంది...

“ఇప్పుడే ఆకలి జ్ఞప్తికి వచ్చింది రెండు రోజులనుంచి ఏమీ భుజించలేదనే విషయము యిప్పుడే స్మరణకు వచ్చింది...హృదయములో నిరాశా పూరిత గుబుళ్ళాగ్ని...కడుపులో దుర్భరతుధాగ్ని...! అందులో యిది కేవలము నాకు అపరిచిత నగరం...! ఏ సంస్కారములేని నా ఆకారము నాకే అసహ్యం కలుగజేస్తోంది. క్షణక్షణానికి నా కడుపులోని ఆకలి మంట నా అసహాయస్థితిని స్ఫురణకు తీసుకొని రాసాగింది. ఇంత చదువు చదివినా తుదకు యిలాంటి దుర్గతి కలిగినందుకు నాకు జీవితంమీద నే విరక్తి కలిగింది తల్లి, భార్యాబిడ్డల గుర్తుకి అవంతరం నాకుయింకక్కడ యేమి పని? నాతో ఎవరికేమి పని? నేను కూడ వారిని కలుసుకుంటే... కాని వెంటనే—నిదానించు ఆశను విడనాడకు అనే దివ్యసందేశము స్మరణకువచ్చింది మానవుని జీవితములో కష్టాలే యెల్లకాలం కొపురముండవు చీకటి వెంటనే వెలుగు అమావాస్య తర్వాత పూర్ణిమలాగా ఎన్ని కష్టాలు బాధలు పడినా చివరకు కొంచెమైనా సుఖము, సంతోషము పొందగలనని నే ఆశిస్తే అతనికి సహాయకారి అవుతుంది ఈలోగా అతను యెన్నో కష్టాలు,ఎన్నో అవమానాలు సహించవలసినవస్తుంది. ఈలోగా దుష్టశక్తులు తాత్కాలిక విజయగర్వంతో ఎగిరిపడుతుంటయి

ఆయువకుడు తన కథనము ఆపాడు అతని హృదయ వేదన అతని కళ్లలో స్పష్టంగా కనబడుతోంది అతను మళ్లా తన గాథ మొదలుపెట్టాడు:

“అమ్మా, కాలేకడుపు మానవుణ్ణి ఎంతటిస్థితికైనా తీసుకొని పోతుంది. అతనిలోని మానవత్వాన్నే సమూలంగా నాశనంచేస్తుంది నా తుద్వాగ్రే నా నీచ విచారాలకు మాత్రికే అయింది...త్రోవ వంట పశ్చిమపు చూసాను. సుందరదివ్య భవనాలు.. ! అందులో హంసతూలికా శయ్యల మీద అమర సౌభాగ్యాన్ని అనుభవిస్తుంటే మానవులు.. !! ... నుంగోకపు చూశాను...రాజభవనాల్లోవుండే స్త్రీ పురుషులు అందులో మంచిదేగా ఉపయోగపడే పంచభక్ష్యాలు!!!

“ఇంతలో మళ్ళా ఆకలి జ్ఞప్తి వచ్చింది...నా ఇతి పరకు నా తీవితి కష్టాలు యిలా నే క్రుంగిదీస్తయి భయము మానవుణ్ణి బానిసగా చేస్తుంది అతనిలో వుండే యాలాంటి భావాలనైనా కార్యాచరణలోనికి తీసుకొనిగా తేకుండా చేస్తుంది. ఎటువంటి క్లిష్ట పరిస్థితులనైనా ఎగుర్కొ నేందుకు సిద్ధపడనిదే మానవునికి సుఖశాంతులు వుండవు అందుకని యిగుగో యీ ఆయిధం... యీ సిద్ధాంతంతోనే యీ ధనిక దారిద్ర్యసమస్య పరిష్కరించదలచాను.. నా లాంటి నిరాధారులు — నిర్భాగ్యులు యీ దేశంలో యింతోమంది వున్నారు. అలాంటివారికి నేను మార్గదర్శకుడను కావాలని నేను సంకల్పించాను.

“ఈ రోజున మీరుకూడ నన్ను అందరివలెనే తిరిగి వెనిపుంటే నా కార్యనిశ్చయం యింకా దృఢపడి వుండేది ...కాని మీరు మళ్లా నా హృదయాన్ని నాకు దానముచేశారు. నాలో ప్రజ్వరిల్లిన రాక్షసత్వాన్ని నశింపచేసి మళ్లా నాకు మానవత్వాన్ని ప్రసాదించారు.

.....ఇగుగో. .యీ కత్తిని మీకు సమర్పిస్తున్నాను...ఇక యెన్నడూ యెటువంటి పరిస్థితుల్లోనైనా నా మానవత్వాన్ని పోగొట్టుకొని నా హృదయాన్ని కలుషితము చేసుకొనదలచలేదు.” అని శారద పాదములవంటి నమస్కారముచేసాడు. శారద అతనిని ఆదరపూర్వకంగా వారించింది

ఎప్పుడు వచ్చాడో యేమో శారద తిలపైకత్తి చూసేసరికి జనార్దనరావు గారు వెనుక నిలబడివున్నారు. ఈ దృశ్యము చూసి ఆయన స్తబ్దులై నిలచి పోయారు.

“నాయనా, నీవెవరో నాకు తెలియదు...మా శారద నీకు హృదయదానము చేసిందని అంటున్నావు తిరిగి నీవుకూడ నాకు అదే దానము చేశావు నాలో బాగా నాటుకొనిపోయిన ఒక దురభిప్రాయాన్ని పూర్తిగా పెకలించివేశావు. అవకాశాలు లేక మానవులు తమ జీవితాలలో విఫలులవుతుంటారని మా శారద అనే వాక్యానికి నీవే (ప్రత్యక్ష తార్కాణము...అమ్మా శారదా.. నీకు సోదరుడులేని లోటు ఈ యువకుడు తీరుస్తాడు.” అని సాదరంగా అన్నారు జనార్దనరావుగారు.

శారద, ఆనందపూరిత హృదయంతో తండ్రిగారి పరివర్తనకు సంతోషించింది

నెహ్రూ ఆసియా చైతన్యానికి ప్రతిమూర్తి

షేక్ అబ్దుల్లా అభిభాషణ

నవంబరు 14 వ తేదీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 63 వ జన్మదినం, ఆ మహోత్సవ సమయాన్ని పురస్కరించుకుని, కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఈ అభినందనములు తెలియజేస్తున్నారు ప్రస్తుతంవున్న అంతర్జాతీయ పరిస్థితులు దృష్ట్యాసూ, ప్రధానంగా ఆసియా పరిస్థితుల దృష్ట్యాసూ నెహ్రూనాయకత్వం ఎంతో అవసరం అన్నారు

అత్యంత సన్నిహితంగా పరిచయమున్న వ్యక్తులనుగురించి, నిస్పాక్షికంగా అభిప్రాయం వెలిబుచ్చగలగటమంటే ఎలాంటివారికైనా తిలకు మించినపని. అలాంటి సందర్భంలో నేను పండిట్ జీని గురించి వ్రాయటమంటే మరి కష్టసాధ్యం. ఆయన్ను గురించి ఆయన యితిహాసాలు అర్థం చేసుకోవటానికి వీలు లేని యెన్నో విషయాలు ప్రకటించుకుని వుంటంచేత, ఇంకా అస్పష్టాదులు ఇతిరులు చెప్పటానికి మిగిలిందేమో కనుపించదు

పునర్భవ నవభారతానికి పండిట్ జీ ఏకైక నాయకుడు.

ఆయన నాయకత్వంతో, ప్రాచీనోజ్వల సాంప్రదాయంగల భారతావని ముందుకు పురోగమించుతున్నది. ఉపజ్ఞా విజ్ఞానాలు వల్లివిరియగల అభ్యుదయయుగాన్ని సృష్టించటానికి ముందంజ వేస్తున్నది. ఇది పగటికలగా కొందరికి తోచవచ్చు. కాని నెహ్రూ పగటికలల వాడుగాడు. వాస్తవికసత్యాన్ని దర్శించగల మహామహుడు. ఆయన అతిశ్రద్ధావిశ్వాసం ఫలించక పోవటానికి వీలేలేదు.

ఆసియా అంతటిలోనూ ఆయన ప్రధాన రాజకీయ నాయకుడనే విషయం విస్పష్టమౌతోంది.

తనకున్న తేనిపోని ఆశలు కారణంగా, కొంతిమంది కోరినూ, చైనాలపట్ల ప్రధాని నెహ్రూ విధానాన్ని సరిగా అర్థం చేసుకోలేకపోయారు అమెరికాలోనూ, యూరపిన్ దేశాలలోనూ కూడా, ఆయన అభిప్రాయాలను కంటగించుకుంటున్నవారు కూడా లేకపోలేదు. అనేక పడగుమకులకు లోనైవున్న ప్రపంచ రాజకీయరంగంలో నెహ్రూ విధానం, సమస్థాయిగల ఋజుమార్గంలో వున్నదన్న విషయం ఎల్లరూ గమనించవలసి వుంటుంది.

మనోభావాల ప్రతిభను పసుకొనిన కలు సుదీర్ఘంచారి నే ప్రవారు వుంటారు కాని నెహ్రూ విషయంలో ఇంగుకు కేవలం భిన్నంగా వుంది. కష్టదశలు ఎదుర్కొన్న కొద్దీ పండిట్ జీ ఏ మహావ్యక్తులకు లేనగల గొప్ప భారతదేశం అనుభవ పూర్వకంగా అవగతం చేసుకుంది ఇప్పటికే నాలుగు సంవత్సరాలనాడు, మహానాయకుడు గాంధీజీని పొట్టను బెట్టకున్న కిరాతవాతావరణం దేశంలో నెలకొనియుండిన తిరుణంలో, ప్రధాని నెహ్రూప్రతిభా సంపత్తులు ఎలాంటివో ప్రపంచానికి అర్థమైంది ఆ క్లిష్టలితి పరిస్థితిలో అచంచలమైన మహా మేరువులా నిలిచి దేశాన్ని అరాచక ప్రళయంలో మునిగిపోకుండా ఉద్ధరించారు.

అభివృద్ధి నిరోధకులూ మతోన్మాదులు ఇంకా తామ ప్రయత్నాలను సాగించుచూనే వున్నారు. దేశం ముందుకు నడవకుండా కూలగిత్యాలని చూస్తూనే వున్నారు భారతదేశం అభివృద్ధిలోకి రావాలంటే, ఇలాంటి శక్తులన్నీ ఆత్మపరీక్ష చేసుకోవాలి. కష్ట సమయంలో దేశానికి, గాంధీజీ వారసుడుగా నెహ్రూ నాయకత్వం యొక్క అవసరం యెంతో వుంది అంతర్జాతీయరంగంలో కూడా ఆయన దేశాన్ని ఒకక్రమపథంగా నడుపుకుపోగల మన్నారు. పోయిన పోకూలు నా ఆయన అవలంబించుచున్నది ఉత్తేజ సంధానాలు వుంది చిన్న పెద్ద దేశాలకు కూడా ప్రపంచశాంతులన్నిటికీ స్వాతంత్ర్యం వుండాలనీ, ప్రపంచ శాంతి నిలదించాలనీ ఆయన వాంఛించుతున్నారు ఈ కల్లోల ప్రపంచంలో శాంతిని స్థాపించ నున్న మహామహుడుగా ఆసియాప్రజలందరూ ఆయన పట్ల పరమవిశ్వాసాన్ని కలిగివున్నారు. నుమనుంతా ఆయన వెనుకనిలిచి ప్రపంచం మరో భీభత్సంలోకి త్రోయబడకుండా వుండే పరిస్థితులను సృష్టించుకోవాలి. ఈ తిరుణంలో ప్రపంచానికి నెహ్రూవంటి ‘ఉలిపు పుగుళుల లవ’ వరం దొంతోవుంది. భగవంతుని కృపవల్ల ఆయన ఆయుర్ఆరోగ్యవృద్ధులతో చిరకాలం వుల్లి మనకు నాయకత్వం వహించుగలరు. (యస్.పి.యస్.)

1 వ అనుసూచి.

[2 వ విధి (1) (a)]

1 వ నమూనా.

నోటీసు నమూనా.

(8 వ విధి)

మద్రాసు విధాన సభ యొక్క సలమ నేగు నిర్వాచన క్షేత్రము 11-2-52 తేదీన లేక తేదీముందు ఒక సభ్యుని ఎన్నుకొనవలసినదిగా కోరబడి యుండుటవలనను పదవి నిర్వాచన క్షేత్రమునకు రిటర్నింగు ఆఫీసరుగాను చిత్తూరు కలెక్టరువారి పర్సనల్ అసిస్టెంటు (ఎలెక్షను) అయిన నేను ఈ క్రింది పబ్లిక్ నోటీసును ఇందుమూలముగా ఈయడమైనది :

పబ్లిక్ నోటీసు

(1) ఎన్నుకొనవలసిన వ్యక్తుల సంఖ్య * ఒకటి.

(II) నామనిర్దేశ పత్రములను ఈ క్రింద సంతకముచేసి యుండు వారికి చిత్తూరు కలెక్టరు ఆఫీసు వద్దనుండు వారి ఆఫీసులో లేక వాటిని అందుకొనుటకు వారికి అనివార్యముగా వీలు లేని యెడల చిత్తూరు తహశీల్దారుకు చిత్తూరు వద్ద అందజేయవచ్చును. వాటిని 21-11-1951 (తేదీన) లేక తేదికి ముందు ఉదయము 11 గంటలు మొదలు సాయంత్రము 3 గంటలలోపల సమర్పించవలెను.

(III) నామనిర్దేశ పత్ర నమూనాలు పైన చెప్పబడిన వ్యక్తుల ఆఫీసులలో 9-11-51 (తేది) నుండి 21-11-51 (తేది) వరకు ఉదయం 11 (గంటలు) మొదలు సాయంత్రం 3 (గంటల)వరకు పుచ్చుకొనవచ్చును

(IV) నామనిర్దేశ పత్రములు చిత్తూరు కలెక్టరు ఆఫీసులో 28-11-1951 (తేది) న ఉదయము 11 (గంటల) కు పరిశీలింపబడును.

†(v) ఎన్నికలు పోటీ జరిగేయెడల పోలు 25 1-1952 తేదిన ఉదయం 7 గంటలు మొదలు 12 గంటలవరకును సాయంత్రము 1 గంట నుండి 5 గంటల వరకును జరుగును.

ఆర్. రామమూర్తి,

తేది 9-11-51 రిటర్నింగు ఆఫీసరు.

కలెక్టరువారి పర్సనల్ అసిస్టెంటు (ఎలెక్షను) చిత్తూరు.

* అనుసూచిత జాతులకు గాని, అనుసూచిత జనజాతులకుగాని, ఆసాంలో ని స్వాయత్తి జిల్లాకు గాని ప్రత్యేకించి యుండని స్థానమును లేక స్థానములలో దేనినైనను భర్తీచేయుటకు చెందిన ఎన్నిక విషయములో దీనిని వదలివేయవలెను, షిలాంగు కన్జోను మెంటు మరియు మునిసిపాల్టీలిటి చేరియుండు నిర్వాచన క్షేత్రములోని ఎన్నిక ఇందు చేరియుండును.

† పోస్టల్ బ్యాలటు ద్వారా మాత్రము ఓట్లు రికార్డుచేయు ఎన్నిక సందర్భములో దీనిని వదలివేయవలెను.

అమ్మకము

రెడీ స్టాకు నుండి దొరకును

4 హెచ్. పి. “Vanern” నర్రికల్ R. P M, 750 - స్వీడిష్ తియారు క్రూడాయిల్ ఇంజను. రు 1,895/-లు 5/10 హెచ్ పి.“Farmann” నర్రికల్ తియారు - R. P M 1000/1500 - హారిజాంటల్ డీసెల్ యింజిన్ - రు 1,960/- 8 హెచ్.పి.“Callesen” జెనిష్ తియారు. హారిజాంటల్ హాపర్ కూల్డు- R P.M. 1000- రు 2,750/- వ్యవసాయదార్లకు మంచి డిస్కౌంటు యివ్వబడును. - “Lister” 2” X 2” సింగిల్ -పిస్టన్ పంపులు రు 260/- వివరములకు : ట్రాన్సు-ఓషనిక్ లిమిటెడ్ 1/168, మౌంట్ రోడ్డు, మద్రాసు-2.

నోటీసు

గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

మద్రాస్-ఎలెక్ట్రిసిటీ సిస్టం (జనరేషన్).

బేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషన్ వద్ద

బొగుపని చేయుటకు, పనులగుట్టుటకు సీలు వేసిన టెండర్లు మద్రాస్ ఎలెక్ట్రిసిటీ సిస్టం, జనరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి చే బేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషన్ వద్ద వారి ఆఫీసు నందు 26-11-51 తేదీ సా. 3 గం ల వరకు తీసుకొనబడును. టెండరు కవరుపైన “బేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషన్-బొగ్గు పనిచేయుట. పనులగుట్టుట” అని సూపర్ స్క్రయిబ్ చేసి, టెండరును పేరు వ్రాయవలెను టెండరు డిపార్టుమెంటులు షెడ్యూలులో పంపవలెను పని గోనులలో ఎప్పుడైనను ఉ. 11 గం ల నుండి సా. 5 గం. ల వరకు సెల్ఫుటాక్సుతో సహా సెట్టు 1 కి రు 2-0-6 ల వంతున చెల్లించి జనరేషన్ సూపరింటెండింగ్ యింజనీర్ ఆఫీసునుండి షెడ్యూలు, టెండరు నోటీసు, ప్రత్యేక పరతులు వగైరా పొందవచ్చును

ఎటి కారణములను తెలుపకుండనే ఏ టెండరునుగాని అన్ని టెండర్లను గాని నిరాకరించుటకు జనరేషన్ సూపరింటెండింగ్ యింజనీరుకు అధికారముకలదు.

ఏ. ఆర్ నారాయణరావు,

సూపరింటెండింగ్ యింజనీర్ జనరేషన్, మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టం.

KRISHNA LABORATORY
VIJAYAWADA

జనత హెయిర్ ఆయిల్

తిల నూనెలో మిక్కిలి శ్రేష్ఠమైనది. లక్షలాది ప్రజలచే ఉప